# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 17 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# చరిత్ర సృష్టించిన సింగరేణి సంస్థ




ప్రజా గొంతుక డెస్క్ సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి, రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు.సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని, ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సీఎం అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ ఒక సందేశంలో పేర్కొన్నారు.నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధానంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి, విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

# కోనో కార్పస్ మొక్కలు నాటొద్దు.. నరకొద్దు..

ప్రజా గొంతుక డెస్క్ కార్పస్ మొక్కలపై ప్రజల్లో రోజురోజుకు పెరిగిపోతున్న ఆపోహలతో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. కొత్తగా నాటొద్దు.. ఉన్నవి నరకొద్దంటూ ఆదేశాలు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ యు బి డి అడిషనల్ కమిషనర్ సుభద్ర చెప్పారు.కోనో కార్పస్ చెట్లపై అపోహలొద్దని.. కోనో కార్పస్ చెట్లను నరికితే చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏ చెట్టును తొలగించాలన్నా ఎన్ఓసి తీసుకోవాలి.. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లు తొలగిస్తే చర్యలు తప్పవంటూ వార్నింగ్ ఇచ్చారు జీహెచ్ఎంసీ యు బి డిఅడిషనల్ కమిషనర్ సుభద్ర. ఎక్కడైనా ఏదైన ఇబ్బందులు తలెత్తితే జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇస్తే చర్యలు చేపడతామన్నారు.





# స్మితా సబర్వాల్ "పోస్ట్" చట్టం ప్రకారం ముందుకు

ప్రజా గొంతుక డెస్క్ కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ సోషల్ మీడియాలో చేసిన పోస్టుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి శ్రీధర్ బాబు.కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మరోవైపు, కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తప్పుడు ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావం చేస్తున్నాయన్నారు. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందన ఏమీ మాట్లాడలేమన్నారు.ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్ట ప్రకారం ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సాధారణమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నామన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోడీ మాట్లాడారన్నారు.

# ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కుమార్ బుధవారం తెలంగాణ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కోటాలో ఇటీవలే ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.మధ్యాహ్నం 12:30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు



# కేసులు రాజకీయ కుట్ర'

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాల్లోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన రాబర్ట్ వాద్రారాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకునేలా ఉంది. గాంధీ కుటుంబానికి సన్నిహితుడైన రాబర్ట్ వాద్రా, త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతానని అధికారికంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన హర్యానా భూమి లావాదేవీలకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్నారు.ఇప్పటికే రెండు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట విచారణకు హాజరైన వాద్రా, అనంతరం మీడియాతో మాట్లాడారు.సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'నేను గాంధీ కుటుంబంలో భాగమన్న కారణంతోనే బీజేపీ నాకు టార్గెట్ అయింది,'అని వాద్రా పేర్కొన్నారు.అయన మాట్లాడుతూ, 'ప్రజల కోసం పోరాటం చేసే కుటుంబానికి చెందినవాడిని. అందుకే మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా కేసులు పెట్టారు. ఇదంతా రాజకీయ కుట్ర'అని ఆయన ఆరోపించారు.




# గద్దర్ అవార్డుల జ్యూరీ చైర్మన్‌గా జయసుధ

ప్రజా గొంతుక డెస్క్ అవార్డుల జ్యూరీ చైర్మన్గా నటి జయసుధ వ్యవహరించనున్నారు. 15 మంది సభ్యులతో కూడిన ఈ జ్యూరీ తాజాగా ఎఫ్?డీసీ లో సమావేశం అయింది. గద్దర్ అవార్డుల ఎంపిక విషయంలో చాలా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సభ్యులను ఎఫ్?డీసీ చైర్మన్ దిల్ రాజు కోరారు.14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం సినిమా అవార్డులను ఇస్తున్నట్టుగా వారికి గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు.

# కామారెడ్డి పట్టణం లో నీటి సమస్య రాకుండా. ట్యాంకర్ల. నీటి సరఫరా చేయాలి. జిల్లా కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.




కామారెడ్డి పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నూతనంగా కొనుగోలు చేసిన నీటి ట్యాంకర్లకు బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, పట్టణంలో నీటి సరఫరాకు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో ఇప్పటికే 8 ట్యాంకర్ల ద్వారా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, పట్టణ విస్తీర్ణం పెరగడం, నీటి ఎద్దడి తలెత్తడంతో కొత్తగా 50 లక్షల రూపాయలతో ఐదు నీటి ట్యాంకర్లు కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటిని సరఫరా చేసి ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులకు సూచించారు. అలాగే 40 లక్షలతో కొనుగోలు చేసిన జె.సి.బి. కి కూడా పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియ కొనసాగే నా తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని మున్సిపల్ బోర్ల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న వాటిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి (17.4.2025) నుండి 30 వ తేదీ వరకు మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు... జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



నేటి(17.4.2025) నుండి ఈ నెల 30 వరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన భూ భారతి కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలోని రైతు వేదిక లేదా ఇతర ప్రాంతాలలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు పాల్వంచ రైతు కేంద్రంలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాచారెడ్డి మండలం గజియా నాయక్ తాండా రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని, 19 న ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రైతు వేదికలో, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు నాగిరెడ్డిపేట రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21 నా పిట్లం మండల కేంద్రంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, పెద్ద కొడప్ గల్ రైతు వేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 22 న రామారెడ్డి లో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు రైతువేదికలో, బిక్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు, 23 న గాంధారి రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, సదాశివనగర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 24 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు మున్నూరు కాపు సంఘం, వీక్లీ మార్కెట్ కామారెడ్డి లో, తాడ్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు , రాజంపేట రైతువేదికలో 3.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 న జుక్కల్ రైతు వేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, బిచ్కుంద శాంతి మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, ఈ నెల 26 న బీబీపేట్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, దోమకొండ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 28 న నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మహమ్మద్నగర్ రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు, బాన్సువాడ రెడ్డి సంఘం లో మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు, 29 న దోంగ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, మద్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 వరకు, 30 న బిర్కూర్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, నసురుల్లాబాద్ రైతువేదిక లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయని కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులకు 200 మందికి తక్కువ కాకుండా మండలంలోని ప్రజలు, రైతుల ను ఆహ్వానించాలని, ముఖ్యంగా ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.

# ఎండాకాలంలో జాగ్రత్తలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎండాకాలంలో దాహం, నీరసం, వేడిగాలులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి.ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముంది.సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఈ సీజన్‌ను ఆరోగ్యంగా తట్టుకోవచ్చు.ఎక్కువగా నీరు త్రాగండి.రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి.శరీరంలో నీటి సమతుల్యం నిలబెట్టడానికి ఇది అవసరం.చిలిపి నీరు, కొబ్బరి నీరు, బుట్టల బియ్యం నీళ్లు మంచివి.డీహైడ్రేషన్ నివారించడంలో ఇది కీలకం.గొంతు ఎండకుండా ఉండేందుకు తరచూ తాగాలి. పొడవుగా ఎండలో ఉండకండి.ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటుంది.ఈ సమయంలో బయటకు వెళ్లకూడదు.ఎండల వల్ల హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది.అత్యవసరమైతే చాప, టోపీ, కళ్లద్దాలు వాడాలి.ఛాయలో నడవడం మంచిది. లైట్ కాటన్ దుస్తులు వేసుకోండి.పొడి గాలి ద్వారా శరీర ఉష్ణోగ్రత పెరగకుండా ఉండేందుకు కాటన్ దుస్తులు ఉపయోగపడతాయి.ఇవి శరీరానికి హితమైనవిగా ఉంటాయి. బహుళ రంగు లేదా గాఢమైన దుస్తులు వేడి ఎక్కువగా ఇస్తాయి.తెలుపు లేదా లైట్ కలర్స్ ఉత్తమం.ఇది చల్లదనం కలిగిస్తుంది. చల్లదనాన్ని ఇచ్చే ఆహారం తీసుకోండి.వెల్లుల్లి, పెరుగు, తాటి ముంజలు, వంటి పదార్థాలు శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.వీటిలో నీరు అధికంగా ఉండడం వల్ల వేడి తగ్గుతుంది.బాహ్య ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించేందుకు సహాయపడతాయి.రోజు ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి. మసాలా మరియు జంక్ ఫుడ్ మానేయండి.వేడి కాలంలో ఎక్కువ మసాలా వంటకాలు, చిప్స్, ఫ్రైటెంస్ తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది.ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి.పెట్టుబడి మరియు లేత పదార్థాలను మాత్రమే తీసుకోవాలి.పెరుగు అన్నం, పల్స్ సూప్ వంటి వాటిని ప్రిఫర్ చేయాలి..పెరుగు అన్నం, పల్స్ సూప్ వంటి వాటిని ప్రిఫర్ చేయాలి. సన్ స్క్రీన్ ఉపయోగించండి.వేడికిరణాల ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడటానికి సన్‌స్క్రీన్ అవసరం. కనీసం ఎస్పీఎఫ్ 30 కలిగినది వాడాలి. వీటిని బయటకు వెళ్లేముందు 30 నిమిషాల ముందు అప్లై చేయాలి. చర్మాన్ని రక్షించడం వల్ల అలర్జీలు, టాన్ తప్పుతుంది.ఆహారాన్ని మానవద్దు.ఎండాకాలంలో ఆకలిలేకపోవడం సాధారణం అయినా, సమయానికి ఆహారం తినాలి.బాడీలో ఎనర్జీ తగ్గకుండా ఉండేందుకు ఇది అవసరం. ప్రోటీన్, మినరల్స్, కర్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవాలి.బలహీనత, నీరసం నుండి కాపాడుతుంది. తగిన విశ్రాంతి తీసుకోండి.వేడి అధికంగా ఉండే సమయంలో శరీరానికి విశ్రాంతి అవసరం.సుమారు 15%-%30 నిమిషాలు మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుంటే శరీరం చల్లబడి మళ్లీ శక్తిగా మారుతుంది.తలతిరుగు, నీరసం తగ్గుతుంది.ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఇది ఉపయుక్తం. ఎక్కువ శారీరక శ్రమ వద్దు వేడి కాలంలో హార్డ్ ఫిజికల్ వర్క్ చేయడం వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది.ప్యారాసిటమోల్ వంటి మందులు తీసుకునే వారికి ఇది మరింత ప్రమాదకరం.వేడి సమయంలో అధిక శ్రమ చేయకుండా ఉండాలి.పని-విశ్రాంతి మధ్య సమతుల్యత అవసరం. ఇంటి చుట్టూ చల్లదనం ఉంచండి.ఇంట్లో గాలివేడి తగ్గించేందుకు కర్టెన్లు వాడాలి.తడి గుడ్డలు తలుపులపై ఉంచితే చల్లదనం పెరుగుతుంది. నాన్నినట్టగా నేలతో పాటు గోడలు కూడా చల్లబెడతాయి.లి పెద్దవాళ్లకు ఇది మరింత అవసరం.రోజు రెండు సార్లు స్నానం చేయండి.ఒకసారి ఉదయం, ఒకసారి సాయంత్రం స్నానం చేస్తే శరీర వేడి తగ్గుతుంది.శరీరంలోని మురికి, చమురు పోయి చల్లదనం వస్తుంది.వాసనతో పాటు ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.తాజాదనాన్ని కలిగిస్తుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి.వీరి శరీరం వేడి తట్టుకోలేరు.వాళ్ళను బయట పంపేటప్పుడు టోపీ, నీరు, చల్లదనపు పదార్థాలు ఇవ్వాలి.రూములో వాతావరణం చల్లగా ఉండేలా చూడాలి. వేడి వల్ల వేగంగా డీహైడ్రేషన్ జరుగుతుంది. సహజ చల్లదన పద్ధతులు.కావటం, తాటి ముంజలు, బుట్టల బియ్యం నీళ్లు సహజ శరీర చల్లదనాన్ని ఇస్తాయి.వీటిని తరచూ వాడడం వల్ల శరీరం వేడి తగ్గుతుంది. లిబయట నుంచి వచ్చిన వెంటనే చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి.ఇది ఫ్రెష్‌గా ఫీలవడానికి సహాయపడుతుంది. కాఫీ, మద్యం తగ్గించండి.ఇవి డీహైడ్రేషన్‌కు దారి తీస్తాయి.శరీరంలోని నీటి శాతం తగ్గించడంతో నీరసం, తలనొప్పి వస్తాయి.బదులుగా నిమ్మకాయ, బుట్టల బియ్యం నీళు తాగాలి.ఇవి శరీరాన్ని చల్లబెడతాయి.తల తిరగడం, అధిక ఒళ్ళు వేడి, విరేచనం, బలహీనత కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.వెయిట్ లాస్, చర్మం ఎర్రగా మారడం కనిపిస్తే అలసత్వం వద్దు.ఇది ప్రమాదకరమైన పరిస్థితి కావచ్చు.ఆరోగ్య సూచనలు పాటించడం తప్పనిసరి.ఎండాకాలం అనేది ఆరోగ్యపరంగా సవాలుతో కూడిన కాలం.సరైన జాగ్రత్తలు తీసుకుంటే మనం ఈ వేడి కాలాన్ని సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుర్కోవచ్చు.తగిన ఆహారం, నీరు, విశ్రాంతి మరియు చల్లదనపూరిత జీవనశైలితో ఈ కాలాన్ని ఆనందంగా గడపవచ్చు.వృద్ధులు,పిల్లలు, గర్భిణీలు మరింత శ్రద్ధ వహించాలి.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను ఎప్పటికీ గుర్తుంచుకోవాలి.

# క్షణం క్షణం భయం భయం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 16 /భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాలోని చుంచుపల్లి మండలం. పచ్చని అడవుల మధ్య నుండి సాగిపోయే జాతీయ రహదారి. ఒకవైపు రుద్రంపూర్ పంచాయతీ, నుండి టూన్ క్లైన్ పంచాయతీ. వరకు చూడటానికి ఎంతో ప్రశాంతంగా కనిపించే ఈ మార్గం, నిత్యం భయానక ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రతిరోజూ ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, , సూచికల కొరత... కారణాలెన్నో. కానీ, ఫలితం మాత్రం ఒక్కటే – ప్రాణాలు కోల్పోతున్న అమాయక ప్రజలు, శాశ్వత వైకల్యం పొందుతున్న బాధితులు, రోదనలు, ఆర్తనాదాలు.గౌతమ్ పూర్ కు చెందిన సింగరేణి కాలరీస్ కార్మికుడు ఒక కార్మిక నాయకుడు కాంట్రక్ట్ కార్మికుల ఆశాజ్యోతి ప్రమాదం వలన ప్రాణాలు విడిచాడు ఈ ప్రాంత ప్రజలంతా భయాందోళనలో ఉన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని క్షణక్షణం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తమ వారిని క్షేమంగా ఇంటికి చేరుస్తామో లేదోనని ఆందోళన చెందుతున్నారు.చుంచుపల్లి మండలంలోని ప్రమాదకరమైన జాతీయ రహదారి కి భద్రతా చర్యలు శూన్యం!కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలం లోని భద్రాచలం ఉంచి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడింది. అయితే, ఈ రహదారి నిర్మాణంలో లోపాలు ప్రధాన రహదారి కావాల్సిన వెడల్పు లేకపోవడం మరియు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇది నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నా, సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారిపై ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయి. . తగినంత వెలుతురు లేకపోవడం రాత్రి వేళల్లో రహదారిపై చాలా చోట్ల వెలుతురు సరిగా ఉండటం లేదు. దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మరియు వేగ పరిమితి సూచికలు నామమాత్రంగా ఉండటం వల్ల వాహనదారులు అధిక వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లు కొన్ని ప్రాంతాల్లో సర్వీస్ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రమాదాలు లకు కారణం అవుతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఈ విషయంపై సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రతినిధి నేషనల్ హైవే అథారిటీ ఇండియా అధికారులను వివరణ కోరగా వారు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడైతే ప్రమాదాలు జరుగుతున్నాయో వాటిని గుర్తించామని కావాల్సిన స్పీడ్ బ్రేకర్స్ వేస్తామని ఇది ఒక కాంట్రాక్ట్ కప్పగించామని వారం లోపల పనులు పూర్తి చేస్తామని అధికారిని దివ్య తెలియజేశారు.

# తెలంగాణా రాష్ట్రంలో ఏసిబి గట్టిగనే పని చేస్తుంది అనిపిస్తుంది.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మొదటి బంగారు కొండ




లంచం 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ అసిఫాబాద్ %బా×% రాజ్యలక్ష్మి.రెండవ బంగారు కొండలంచం 18 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ నల్గొండ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మరియు,ఇన్చార్జ్ ఆఫ్ (ఏడి)మిర్యాలగూడ సోమేశ్వర్.మూడవ బంగారు కొండలంచం 20 వేలు, తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ %యూ=జ% హుజురాబాద్ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్హుజురాబాద్ డిపో మేనేజర్ ముచ్చటైతే మంచిగుంది.. ఏదో తప్పు దొరకబట్టి.. ఓ ఛార్జీ మోమో ఇవ్వాలే.. ఆ మోమో తీయ్యాలంటే ఇన్ని పైసలు దంచాలే.గీ చార్జీ మోమోల ఇచ్చుడు.. తీసుడు దందా ఏయే శాఖల్లో ఉందో ఏసీబి అధికారులు దృష్టి సారించాలే.ఏది ఏమైన గుడ్ జాబ్ ఏసిబి.. ఒకే రోజు మూడు కేసులంటే మాములు విషయం కాదు.. ఈ భయంతో అధికారులు అవినీతిని తగ్గించుకుంటే ప్రజలకు, సామాన్యులకు మేలు జరుగుతది.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గుంతకల్ న్యూస్,ఏప్రిల్ 16:



మెదక్ జిల్లా. శివ పేట మండలం, పెద్దగొట్టుముక్కల మిత్రునికి ఆర్థిక సహాయం దివంగత గుండ కొమురయ్య గత వారం రోజుల క్రితం హైదరాబాద్. ఖత్బుల్లాపూర్ శివారులో రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు 1998-1999 పదవ తరగతి వరకు చదువుకున్న కొమురయ్య గారు రోడ్డు ప్రమాదం లో చనిపోవడం చాలా బాధాకరం.మరి వారి కుటుంబ సభ్యులు ఇంటి పెద్ద దిక్కు ను కోల్పోయి చాలా దీనవస్థ లో ఉన్న కుటుంబానికి పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం 27,000 అక్షరాల ఇరవై ఏడు వేల రూపాయలు)సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమురయ్య భార్య, పిల్లలు, తల్లి, కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు కాముని అనిల్ కుమార్, వడ్ల వీరేశం చారి, దొంతి నారాయణ గౌడ్, రేవు యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డిసిసీబీ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి, ఏప్రిల్ 16:-





% చిన్నంబావి మండల పరిధిలోని బేక్కం , అమ్మాయిపల్లి గ్రామాలలో కొప్పునూర్ సింగల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిచడానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు. అదేవిధంగా కొప్పునూర్ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి, మందడి చిదంబర్ రెడ్డి, లు మాటాడుతూ రబ్బీ సీజన్ లో రైతులు పండించిన నాణ్యత ప్రమాణలు కలిగిన ప్రతి గింజా కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంద్దని సన్న రకం వడ్లకు ఐదు వందల రూపాయలు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందనీ, గ్రామాలలోని రైతులు వరి కొనుగోలు కేంద్రాలు ఉపయోగిచ్చుకోవాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జ ఈదన్న, బీచుపల్లి యాదవ్, చిన్నంబావి మండలం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తేజా రెడ్డి, సింగిల్ విండో కార్యనిర్వాహణ అధికారి నాగరాజు,యంసింగల్ విండో డైరెక్టర్లు, శ్రీకాంత్ రెడ్డి, వెంకటస్వామి, మద్దిలేటి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామస్వామి, రాజా రెడ్డి, మందడి కృష్ణ, ప్రభు గౌడ్, పార్థసారథి గౌడ్, ప్రకాష్ నాయుడు, గ్రామ రైతులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# . వి.నవీన్ వి. మౌనిక వివాహ వేడుకల్లో పాల్గొన్న...

- వడ్డే నరసింహ దంపతులు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలో టీటీడీ కళ్యాణ మండపంలో నూతన వివాహ జంటకు అక్షింతలు వేసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని మనసారా కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న...

గద్వాల మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామంలో బిజెపి కార్యకర్త వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యుడు డికె. భరత సింహ రెడ్డి ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మళ్ళెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి, గజ్జలన్న, రాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో జిపి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.సిఐటియు జిల్లా అధ్యక్షులు,సిహెచ్ లక్ష్మీనారాయణ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పర్మినెంట్ ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణపిలుపునిచ్చారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసులు తదితర పనులు నిర్వహిస్తు ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీకార్మికుల పట్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకొస్తే గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు పెంచుతామని,అర్హత కలిగిన వారిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని,బిల్ కలెక్టర్ కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. నల్గొండ జిల్లాలో గతంలో ఇచ్చిన సర్కులర్లను అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పోస్టల్ బీమా ఆదివారం సెలవు ఎనిమిది గంటల పని బట్టలు చెప్పులు నూనెలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ పేరుతో కార్మికులను వేధించడం ఆపాలని,ఎండలు తీవ్రంగా ఉన్నందున ఒక్కపూట పనులే కార్మికులతో చేయించాలని, ఆన్లైన్లో లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కోరారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, పొన్న అంజయ్య, పిసర్వయ్య, ఎర్ర ,అరుణ,నరసయ్య, జానయ్య,రామలింగయ్య, ఎండి జహీర్ ,పి .చంద్రయ్య, సైదులు,మరియమ్మ, రమేష్ ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలని పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్) (




మంచిర్యాల బుధవారం జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర. నిర్వహించినారు దేశవ్యాప్త బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐబి నుండి హాజీపూర్ వరకి పాదయాత్ర సందర్భంగా వారు మాట్లాడుతూ జన గణన పట్టికలో 34 కాలమ్స్ ఉన్నాయి కులగనన చేరిస్తే అదనంగా ఒక కాలం మాత్రమే చేరుతుంది దీనికి రూపాయి కూడా ఖర్చు కాదు ఒక కాలం చేర్చడానికి వెనుకాడుతున్న కేంద్రపాలకులు ఈ దేశంలో ఉన్న 85 కోట్ల మంది బీసీలను ఎలా అభివృద్ధి చేస్తారని అడుగుతున్నాం జనగణలో కులగనన భాగం చేస్తే విద్యా ఉద్యోగాలతో పాటు ప్రస్తుతం స్థానిక సంస్థలలో కొనసాగుతున్న రిజర్వేషన్ పెంచాల్సి వస్తదని కేంద్ర పాలకులు భావిస్తున్నారు అలాగే చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందని కేంద్ర పాలకులు భావిస్తున్నారు అలాగే బీసీ కుల గణన అనుకూలంగా దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు అనుకూలంగా ఉన్నాయి పది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ కుల గణన చేపట్టకపోవడం అంటే ఇది బీసీల వివక్షగా భావిస్తున్నాం. పది సంవత్సరాల క్రితమే మేము అధికారంలోకి వస్తే కులాగనాన చేస్తామని చెప్పిన బిజెపి మోసం చేసింది అలాగే కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పార్లమెంట్ సాక్షిగా బిసి కులగణనకు శ్రీకారం చుడతామని చెప్పి మోసం చేసిన ఘనత బిజెపికి దక్కింది. ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్,బీసీల ఉద్యమ ఆకాంక్ష బీసీలకు రావాల్సినటువంటి ప్రజాస్వామ్యవాట ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న లేని పక్షంలో ఈ అంశాన్ని తీసుకెళ్లి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, డాక్టర్ రఘునందన్, నాయకులు శాఖ పురి భీమ్ సేన్, శ్రీపతి రాములు,పెండ్లి రాములు, ఆరెందుల రాజేశం, అంకం సతీష్ , పంపరి వేణుగోపాల్, బండా సతీష్ అందే సంతోష్, చెలిమెల అంజన్న, భీమ్ రావు, సూర్ల శంకర్, ఎల్లాపుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి

72 వ అందాల పోటీలను వ్యతిరేకిద్దాం అందం అంటే బాహ్య సౌందర్యమా,అంతర్సౌందర్యమా
పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ డిమాండ్ ప్రజా గొంతుక ఏప్రిల్ 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:మే 7 నుండి మే 31 వరకు హైదరాబాద్ లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యు పాల్వంచ డివిజన్ కార్యదర్శి టీ దుర్గ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు.ప్రగతిశీల మహిళా సంఘం,ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల మే 7 నుండి మే 30 వ తారీకు వరకు జరిగే అందాల పోటీలను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ములకలపల్లి మండల తాసిల్దార్ జి పుల్లారావు కి అందాల పోటీలను రద్దు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు టీ దుర్గ,కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు.ప్రభుత్వం నిర్వహించరాదు.మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి అనే డిమాండ్ చేస్తూ అందాల పోటీల పేరుతోటి ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పోరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ రాదని అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి,ఆకలి,ఆత్మహత్యలు లేని,ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణ గా మారిస్తే ప్రపంచ మోడల్గా మారుతుందని అన్నారు.కార్పోరేట్ కంపెనీల అభివృద్ధి కోసం ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చి,అందాల పోటీ పేరు తో కొన్ని కోట్ల రూపాయల ఖర్చుపెట్టి,మహిళలను ఈ ప్రభుత్వాలు అవమానిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రద్దు చేయని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ పివైఎల్ డివిజన్ నాయకులు పద్దం లక్ష్మణరావు ఓరుగంటి శ్రీను కురసం ముకేష్ మండల నాయకులు ఈసం శివ వెలకం వెంకటేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అరూరులో అంగన్ వాడి1లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

వలిగొండ ఏప్రిల్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల పరిధిలోని వెల్వర్తి సెక్టార్ పరిధిలోని అరూరు అంగన్ వాడి 1 కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి హెల్త్ ఆఫీసర్ పాల్గొని గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు అనంతరం వారు మాట్లాడుతూ వెయ్యి రోజులు ప్రాముఖ్యత మరియు, 0-6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదని గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్ బాలమణి హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం శోభారాణి సంధ్యారాణి అంగన్ వాడి టీచర్ వి సౌజన్య చైతన్య రమాదేవి ఏ అంగన్ వాడి టీచర్లు ఆశాలు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

## టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతన్నల కోసం చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ చందూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడిసుష్మావెంకన్న

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చందూరు మండలంలోని కస్తాల, గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని కస్తాల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ చందూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న ,చేతుల మీదగా ప్రారంభించడమైనది. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్,చందూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ,ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో చల్లని త్రాగు నీరుతో చలి వేంద్ర అందుబాటులో ఉంటుంది అని వారు తెలిపారు,మరియు మా ఎఫ్ ఎస్ సి ఎస్ కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్ర ఏర్పాటు చేసిన టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి ,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, కార్యక్రమం అనంతరం డిసిసిబి జిల్లా డైరెక్టర్, చందూరు రైతు సేవా చైర్మన్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ నివాస్ ,డైరెక్టర్ కట్ట బిక్షం ,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్వాయి అమరేందర్ రెడ్డి , లక్ష్మీ , భూతరాజు ఫణి ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి వెంకట్ రెడ్డి ,పిన్నింటి నరేందర్ రెడ్డి ,నకిరేకంటి లింగస్వామి గౌడ్ ,భూతరాజు ,శ్రీహరి,మరియు రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)




రామకృష్ణాపూర్ బుధవారం చెన్నూర్ నియోజకవర్గబి ఆర్ ఎస్ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 27న జరిగే బి ఆర్ ఎస్ వరంగల్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకి తరలి రావాలని పిలుపునిచ్చినారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజలు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 14,15,17,18,20 వార్డు లలో వాల్ పోస్టర్లను అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్,ఆలుగుల సత్తయ్య,మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,బోయినపల్లి అనిల్ రావు,రేవెల్లి ఓదెలు, జీలకర్ర మహేష్,పారుపల్లి తిరుపతి,గడ్డం రాజు, చంద్రమౌళి, లక్ష్మారెడ్డి,రంగరాజు,పైతారి ఓదెలు,మేకల రమేష్,వేనంక శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,ఆశనవేణి సత్యనారాయణ,టైలర్ రాజు,చంద్ర కిరణ్,కుర్మ దినేష్,దేవి సాయి కృష్ణ, శివ,మణి,నూనె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## గద్వాల తపాలా కార్యాలయం ముందు కాంగ్రెస్ భారీ ధర్నా చేసిన...

–జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16( ప్రజా గొంతుక):

నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న కారణంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏఐసిసి అగ్ర నేత లపై కక్ష పూరితంగా చార్జ్ షీట్ లో చేర్చడం విడ్డూరమన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల పేర్లను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన చెప్పడుతామని కేంద్ర బిజెపిప్రభుత్వానిహెచ్చరించారు.బిజెపి నరేంద్ర మోడీ రాజకీయ క్ష సాధింపు ధోరణి మనుకోవాలని లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పేసమయంఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడుమహ్మద్ఇసాక్,గోనుపాడుశ్రీనివాస్గౌడ్,డి.ఆర్.శ్రీధర్,భాస్కర్ యాదవ్,టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్, రంజిత్ కుమార్,జయకృష్ణ,ఆరగిద్ద బాలకృష్ణ నాయుడు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,కృష్ణమూర్తి, దడవాయి నర్సింహులు, దౌలన్న,కౌసర్ బేగ్, కుమ్మరి నారాయణ,దినేష్,బి.ఆర్.ఇమ్మనేయిల్, రాము,కపత్రాల వెంకట్రాములు,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## కార్డియాక్ సెంటర్, సూర్యాపేటలో టీజీఎంసీ ఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

తెలంగాణ మెడికల్ కౌన్సిల్,టీజీఎంసీ బృందం కార్డియాక్ సెంటర్, శ్రీ శ్రీ నగర్, సూర్యాపేట వారి పైన వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో కౌన్సిల్ సభ్యులు డా. వి.నరేష్ కుమార్,డా.ఎం.రాజీవ్ ల బృందం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా,వనం శరత్ చంద్ర, 2డి ఎకో టెక్నీషియన్, డా.శిరీష ఎంబిబిఎస్,క్లినికల్ కార్డియాలాజిస్ట్ పేరు మీద వారు లేకుండానే తాను కూడా డాక్టరు అని పేర్కొంటూ ప్రశాంత్ అనే పేషంట్ కి 2డి ఎకో రిపోర్ట్ అందిస్తున్నట్లు గుర్తించారు. పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం గుండె వైద్య నిపుణుడు డా.లీలకృష్ణ పేరుమీద అనుమతి తీస్కునట్టుగా గుర్తించ్చారు. ఈ చర్యలు వైద్య నైతికతకు,వృత్తి ప్రవర్తన నియమాలకు తీవ్రంగా విరుద్ధంగా ఉండటమే కాకుండా,రోగుల ఆరోగ్యానికి ప్రమాదాన్ని కలిగించే విధంగా ఉన్నాయని వారు తెలిపారు. తెలంగాణ లో ఇంకా కొన్ని కార్డియాక్ సెంటర్లలో కూడా డాక్టర్లు లేకుండా 2డి ఇకో,గుండె స్కాన్ లు టెక్నీషియన్ చేసి రిపోర్ట్ ఇస్తున్నట్టుగా ఫిర్యాదు ఉన్నాయని ఆయా సెంటర్స్ పైన కూడా తనిఖీలు చేసి లోపాలు ఉన్నచో ఆయా డాక్టర్లపై తగు చర్యలు తీస్కుంటామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి.నరేష్ కుమార్ తెలిపారు. డా.లీలకృష్ణ,కార్డియాలజిస్టు, డా.శిరీష లకు నోటీసులు జారీ చేసి,వారు తమ పేరు వినియోగించబడటానికి సంబంధించిన వివరాలు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన తర్వాత ఎతిక్స్ కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. వనం శరత్ చంద్ర పై డాక్టరు అని పేర్కొంటూ వైద్య సేవలు అందించినందుకు గాను (ఎన్ఎంసి) నేషనల్ మెడికల్ కౌన్సిల్ చట్టం ప్రకారం 2డి ఎకో రిపోర్టుపై డాక్టర్ శిరీష సంతకాన్ని ఫోర్జరీ చేయడం జరిగిందన్నారు. ఫోర్జరీ కేసు నమోదు చేసినందుకు ఫోర్జరీ పై కూడా కేసు నమోదు అవుతుందని తెలిపారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన వైద్య నైతికత రోగుల పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేస్తోంది. నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తులు లేదా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డా శ్రీనివాస్ తెలిపారు.




## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి %ూ%.లింగోటం, నేలపట్ల, మందోళ్ల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కలిసి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320/-, బి గ్రేడ్ 2300/- పొందాలని తెలియజేశారు. రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. తేదీ 17. 04.2025 రోజున ఉదయం 8.00 మసీదు గూడెం, 8:30 నక్కలగూడెం,9 గంటలకు పెద్ద కొండూరు, 10:30 గం౹౹ఎలకు ఏఎంసి చౌటుప్పల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘ అధ్యక్షులు తెలిపారు. ఆయా గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొనగలరు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే కాంటాలు వేయించగలమని తెలిపారు. కాంటాలు వేసిన బస్తాలు కేటాయించిన రైస్ మిల్లుకు పంపనున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్స్ ను, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,మండల వ్యవసాయ అధికారి ఎం నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్స్ బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటయ్య మరియు ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, చప్పిడి సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ బోయ పాండు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,చెన్నబోయిన వెంకటేశం, గిరకంటి నిరంజన్ గౌడ్,ముప్పిడి శీను,వెలగ రాజశేఖర్ రెడ్డి,పాశం సంజీవ, బోరం ప్రకాష్ రెడ్డి, కోడెం రాములు, కొత్త పర్వతాలు, చిన్నం బాలరాజు,పబ్బతి ఆంజనేయులు,బొడిగ ఆనంద్ గౌడ్, యాట యోగానందం, బీమిడి ప్రదీప్,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బాతరాజు యాదయ్య, బి ప్రతాప్ రెడ్డి, తూర్పింటి యాదయ్య, పల్చం రమేష్,కార్యదర్శి వై రమేష్, ఏఈఓ శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు ఇన్చార్జులు,పి నరేష్,శ్రీశైలం చంద్రశేఖర్ పాల్గొన్నారు.




## వరంగల్ సభ విజయమే మన లక్ష్యం

బిఆర్ఎస్ యువత పాదయాత్రకు సంఘీభావం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్ప

విద్యార్థి విభాగం,యువజన శక్తి చేపట్టిన పాద యాత్రలో పాల్గొన్న చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్. ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది. ఈ యాత్రకు సంఘీభావం తెలియజేస్తూ, చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ స్వయంగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఓ యువశక్తి సందేశం. రాష్ట్రం కోసం, నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయం. కెసిఆర్ నాయకత్వం లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిది. అందుకే వరంగల్ సభను ఘనంగా జరిపేందుకు ప్రతి కార్యకర్త ఒక్క అడుగు వేయాలి” అన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 16:



మెదక్ జిల్లా. శివంపేట మండలం చెన్నాపూర్ లో బుధవారం రోజున జిల్లా పసి వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సంధ్యారాణి, ప్రియాంక, కీర్తి, గోపాలమిత్ర గోపాల్, విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి.

వరంగల్ జిల్లా : మండలం చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం, పాపయ్యపేట గ్రామానికి చెందిన .అనంతుల సత్య బాబు - ఉషారాణి దంపతుల గారి కుమార్తె మనస్విని మరియు అల్లుడు శ్రీ చరణ్ . వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.లివరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి. ఈ వివాహం వేడుకల్లో, సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల రవి పాల్గొన్నారు.

# చకచకా కొనసాగుతున్న బిఆర్ఎస్రజతోత్సవసభ ఏర్పాట్లు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 ఏప్రిల్ 2025.



ఈ నెల 27 న వరంగల్ హన్మకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కేసీఆర్ గారి అధ్యక్షతన జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ గారు, ఎర్రబెల్లి దయాకర్ రావు గారు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ గారు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, గ్యాదరి బాలమల్లు, నాగుర్ల వేంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

# ఇంటింటి సర్వేలో వచ్చిన సమస్యలు,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక గ్రామపంచాయతీ నందు సిపిఎం పార్టీ ధర్నా,
ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమంలో వచ్చిన సమస్యలతో పాటు సారపాక గ్రామపంచాయతీ నందు ధర్నా జరిగింది



# నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి ఉబ్బు వెంకటయ్య ను మరియు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కానుగుల వెంకటయ్య మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు కాసర్ల శ్రీనివాసరెడ్డి మోగుదాల రమేష్ గౌడ్ షాదీఖానా మాజీ చైర్మన్ ఎండి ఖలీల్ కొండూరు వెంకన్న వీరమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన రిఫ్రిజిరేటర్ ను బహూకరించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 ఏప్రిల్ 2025.




నర్సంపేట పట్టణానికి చెందిన బిజెపి ముఖ్య కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి తన తల్లి గోగుల జయశ్రీ జ్ఞాపకార్థం, నూతన రిఫ్రిజిరేటర్ ను నర్సంపేట బస్టాండ్ లో ప్రయాణికుల నీటి సౌకర్యార్థం , ఆర్టీసీ డిఎం ప్రసన్న లక్ష్మి తో, కుటుంబ సభ్యులతో కలిసి నూతన రిఫ్రిజిరేటర్ బహుకరించారు.

# 18న భూదాన్ పోచంపల్లి సభను జయప్రదం చేయండి.


సర్వోదయ మండల్ జిల్లా అధ్యక్షులు కె.రమేష్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక ):

సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించే భూదాన్ పోచంపల్లి సభను జయప్రదం చేయాలని సర్వోదయ మండల్ (భూదాన్ )జిల్లా అధ్యక్షులు కే.రమేష్ బుధవారం ఒకప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలతో అహింస అనే ఆయుధంతో ఆచార్య వినో బాబావే కొనసాగరని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణలో భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. వారి నుండి భూములు స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు పంచాలని పాటుపడిన వ్యక్తి అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉద్యమాలు జరుగుతున్న తరంలో 1951 ఏప్రిల్ 18న తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామానికి పాదయాత్రగా వచ్చిన వినో బాబావే అక్కడ ఉన్న భూస్వామి రామచంద్రారెడ్డిని దత్తపుత్రునిగా తీసుకొని అతని నుండి భూమి దానంగా తీసుకుని భూమి లేని నిరుపేదలకు ఏప్రిల్ 18 పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆరోజు నుండి ఇప్పటికీ ఆ గ్రామాని భూదాన్ పోచంపల్లిగా పిలవడం జరుగుతుందన్నారు. ఆస్పూర్తి తో 14 సంవత్సరాలు భారతదేశంలో పాదయాత్రగా నడచి దాదాపు 46 లక్షలు భూమిని దానంగా తీసుకొవడం జరిగిందన్నారు. ఏప్రిల్ 18న భూమిని మొట్టమొదటిగా పంపిణీ చేసిన రోజును గుర్తు చేసుకుంటూ భూదాన్ పోచంపల్లిలో సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో పెద్ద సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వసేవా సంఘ్ జాతీయ నాయకులు, రాష్ట్ర మంత్రులు హాజరవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు, మేధావులు, కళాకారులు, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలు పాల్గొని సభ విజయవంతం చేయాలని కోరారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్నబండ్లసాయిసాకేత్ రెడ్డి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం - మల్దకల్ మండలం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం మల్దకల్ సద్దలో నిపల్లి పెద్దపల్లి గద్వాల మండలం శెట్టి ఆత్మకూరు గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హల్ దౌదర్ పల్లి పిల్లిగుండ్ల కాలనిలోజరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట మాజీ వైస్ ఎంపీపీ వెంకట్రామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళి,పెద్దపల్లి అజయ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బంజారాల ఐక్యత కోసమే ఆలయ నిర్మాణం

– దీక్షగురు మహారాజ్, బంజారా కులసంఘ పీఠాధిపతి
ప్రజాగొంతుక: ఏప్రిల్ 16 :చెన్నూరు

బంజారా బంజారాల ఐక్యత కోసమే తమ ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్, జగదాంబ దేవిల ఆలయ నిర్మాణాలు చేపడుతున్నట్లు బంజారా కులసంఘ పీఠాధిపతి దీక్ష గురు మహారాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో భూమి పూజ నిర్వహించి, ఆలయ నిర్మాణానికి భూమిని దానంగా ఇచ్చిన భూక్యా సీతాబాయి, బద్య నాయక్ దంపతులను అభినందించారు. ఆరాధ్య దైవాలను స్మరిస్తూ బంజారాలంతా అభివృద్ధి వైపు ముందుకు నడవాలని ఆయన సూచించారు. సమాజంలో అసమానతలు తొలగాలని విద్య ద్వారానే మార్పు సాధ్యమవుతుందని, బాల్య వివాహాలకు అందరూ దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, అసంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం తండా వాసులతో భక్తి సమావేశాలు నిర్వహించి, తండా నాయక్ కారోబార్ వ్యవస్థ గురించి అవగాహన కల్పించి ఐదుగురితో కూడిన నాయక్ కారోబార్ల కమిటీని ఏర్పాటు చేశారు. తండా నాయకగా అజ్మేరా సంతోష్ నాయక్, కారోబారిగా బుఖ్య బాధ్య నాయక్, డావ్ గా భానోత్ సురేష్, విచారిగా అజ్మీర నాగేష్, గేరియగా అజ్మేరా హరిలాల్ లను నియమిస్తున్నట్లు బంజారాల సమక్షంలో ప్రకటించి తండా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీమా నాయక్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు సపోర్ట్ శంకర్ నాయక్, మొదటి తండా పెద్ద ధూప నాయక్, లోకేష్ ప్రేమ్ కుమార్, కిష్టయ్య, హర్ష నాయక్, మహేందర్, లాల్ కుమార్, సంపత్, అజ్మీర పున్నం, మధు మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న కాశపోగు జాన్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతి నిధి ఏప్రిల్ 16.( ప్రజా గొంతుక):



ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో కాశపోగు జాన్, డేవిడ్ లు దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన కాశపోగు జాన్, డేవిడ్ లకు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు కాశపోగు జాన్, డేవిడ్ లు మాట్లాడుతూ... దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో ఆయన ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతిని అందజేసిన...

–జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక):



కులాంతర వివాహం చేసుకున్న జంటకు సోమవారం ఐడీఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతిని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియో గించుకోవాలని సూచించారు. గద్వాల పట్టణానికి చెందిన శ్రీమతి టి.యం. మౌనిక (వైఫ్ ఆఫ్ కె.రమేష్ ) ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్నందుకు, ప్రభుత్వ కల్పించిన పథకం ద్వారా 2,50,000 ప్రోత్సాహక బహుమతిని మంజూరైనట్టు తెలిపారు. ఈ మొత్తాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో జంటకు బాండ్‌ను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే భూభారతి. పై లింగపేట లో అవగహన. సదస్సు.

ప్రజాగొంతుక. కామారెడ్డి /లింగంపేట్. ప్రతినిధి. కరుణాకర్.



జిల్లాలోని లింగం పేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి రెవిన్యూ సదస్సులు ఈ నెల 17 నుండి 30 వరకు 23 రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రెవిన్యూ, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల.మేరకు లింగం పేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద రెవిన్యూ సదస్సులు రేపటి(నేటి) నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులలో ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఆయా అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అందుకు నిర్ణీత ప్రొఫార్మా లో వివరాలు అందజేయవలసి ఉంటుందని, అట్టి సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేయడం జరుగుతుందని, ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డు లను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి విధి విధానాలను కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారిణి నికిత, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, లింగంపేట్ తహసీల్దార్ సురేష్, ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రాజేందర్,ఇతర రెవిన్యూ, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచి,నమోదు శాతాన్ని పెంచాలి డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదును పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్టర్ను కార్పొరేట్ స్థాయిలో రూపొందించి అందరిని ఆకట్టుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.కురుమయ్య అడ్మిషన్లు ప్రారంభమైనట్టు వినూత్నంగా రూపొందించిన కరపత్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్, క్వాలిటీ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సంస్కారం విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ పోస్టర్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకునేలా రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు కురుమయ్యను డిఇఓ అభినందించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ...పాఠశాల స్థాయిలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన ప్రభుత్వ బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఉచిత ఏకరూప దుస్తులను అందించడంతోపాటు అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యనందిస్తూ విద్యార్థులకు సంస్కారంతోపాటు విలువలను నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం ప్రభుత్వ పాఠశాలల పైనే ఉంటుందని, ఆ విధమైన అవగాహన గ్రామస్థాయిలో తల్లిదండ్రులకు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, గుడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి కురుమయ్య, ఏసి రాజశేఖర్ రావు, స్కూల్ గేమ్ కార్యదర్శి పాండు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. డయాలసిస్ సెంటర్ ను, ఆసుపత్రిని రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ,అత్యవసర పరిస్థితుల్లో రోగులకు,అందుబాటులో ఉండాలని డాక్టర్లుకు క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని తెలిపారు.విధులకు హాజర్ కాకుండా సెలవు పెట్టిన డాక్టర్లపై అగ్రహవ్యక్తం చేశారు. త్రీపాటి కలెక్టర్ వెంట చండూరు డివిజన్ ఆర్డీవో శ్రీదేవి ,మర్రిగూడ తాసిల్దార్ శ్రీనివాస్ ,ఎస్ఐ కృష్ణారెడ్డి ఉన్నారు.

# టిడిపి పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి ద్వారా జరిగినది.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు ఆధ్వర్యంలో నిర్వహించినారు. బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా గుర్తింపు కార్డులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసినారు.బుధవారం రోజున మునుగోడు నియోజకవర్గం లోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ కార్డులను మండల పార్టీలకు అందజేయడం జరిగింది.తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరిగి 43 సంవత్సరాలు అయినా తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో అలాగని ఉన్నది. తెలుగుదేశం పార్టీ జెండాను చూసినటువంటి ప్రతి కార్యకర్త ఉత్సాహంగా ముందుకు వస్తూ రాబోవు కాలంలో జరిగే ఎన్నికల్లో తెలియజేసిన పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా ముందుకు వస్తున్నారు.తెలుగుదేశం పార్టీకి చాలా భవిష్యత్తు ఉంది తెలంగాణ రాష్ట్రంలో తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు కార్యకర్తలు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపినారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసినటువంటి పార్టీ తెలుగుదేశం అట్టడుగు వర్గాల రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అన్న ఎన్టీఆర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ కార్యదర్శి సిలువేరు రాజు మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల కార్యనిర్వ కార్యదర్శి తడక కోటేశ్వర్ భారత మధు యాట వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు



# రైతులు అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

నేలపట్ల గ్రామంలో చప్పిడి శ్రీశైలం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ పనుల్లో ఎంతో శ్రమ పడతారు దానికి తగ్గట్టుగా అధిక దిగుబడును ఎంపిక చేసుకుంటే ఎంతో ఉత్తమమని హై వెజ్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కి చెందిన అభిరామి హైబ్రిడ్ వారి విత్తనాలను శ్రీశైలం రెడ్డి తన ఐదు ఎకరాల పొలంలో ఒక్క కర్ర చొప్పున నాటి వేయడంతో ఒక్క కర్ర 40 పిలకలు పెట్టి ఒక్కొక్క పిలకకి 250 నుండి 300 వరి గింజలు వచ్చాయని తెలిపారు. తెగుళ్లను తట్టుకోవడంతో పాటు పురుగుల ఉధృతి కూడా అంతగా ఉండదని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరి కోత దశలో ఉందని రైతులు వారిని ప్రత్యక్షంగా చూడడం కోసం ఈ వ్యవసాయ క్షేత్రంలోని అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. జై కేసారం గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో విత్తనాలు అందుబాటులో ఉంచామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హై వేజ్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా శ్రీశైలం రెడ్డి ని వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 18.ఏఐటీయూసీ సమావేశం.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్

ప్రియమైన కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులకు..ఏఐటీయూసీ కామారెడ్డి కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఈనెల 18 తేదీన 10:30కు నిర్వహించడం జరుగుతుంది ఈఏఐటీయూసీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి. ఎండి యూసుఫ్. ఎస్ బాలరాజ్ మరియు రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ బాధ్యులు కౌన్సిల్ సమావేశానికి రావడం జరుగుతుంది కావున జిల్లాలో ఉన్న అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం....... విప్లవ అభినందనలతో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు కోరుతున్నాం

# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ ఆలయ ప్రతిష్టాపన

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల భక్తుల ఐదేళ్ల కల సాకారం. అయ్యింది. ఆలయ కమిటి సభ్యులు మొక్కవోని దీక్షతో నిర్మాణం చేపట్టి పూర్తిచేసారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. చర్ల మండలంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ఆగమ శాస్త్రం ప్రకారం వేదమంత్రాల నడుమ విగ్రహ ప్రతిష్టాపన. ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. అనంతరం వేదపండితులు ఆద్వర్యంలో బుధవారం ఉదయం 11.12 నిముషాలకు వేలాదిమంది భక్తుల కోలాహలం నడుమ శ్రీ కనకదుర్గ రజత యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంతో పాటు నాలుగు ఉప ఆలయాలలో విగ్రహాలను ప్రతిష్టించారు ఆలయం ఎదురుగా 21అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.అనంతరం మహా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు .భక్తులు ఆలయ కమిటి సభ్యులు రెడ్డి శ్రీనివాసరావు, మండలోజు వీరాచారి, కేశంశెట్టి రవిచంద్రబాబు,రౌతు నరసింహారావు,చెరుకూరి సుబ్రహ్మణ్యం, తంగళ్ళపల్లి శంకరాచారి.కణితి నాగరాజు.దుర్గాప్రసాద్ భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా కనకదుర్గమ్మ ఆలయ కమిటి అద్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంతటి మహత్ కార్యక్రమాన్ని సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. తెలిపారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 16,




పటాన్‌చెరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారి చేతుల మీదుగా చాలివేంద్రం ప్రారంభం.పటాన్‌చెరు పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ చలివేంద్రాన్ని ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో వేడి తీవ్రంగా ఉండటంతో తాగునీటి అవసరం పెరుగుతుంది. అలాంటి సమయంలో శుభ్రమైన, శీతలమైన నీటిని అందించడం మన సాంప్రదాయ మానవతా విలువల ప్రతీక. ఎండీర్ ఫౌండేషన్ తరపున వేసవి తాపాన్ని తగ్గించేందుకు ప్రజల కోసం ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం మాకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రవీణ్ , నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమారి , ప్రభాకర్ , ఫౌండేషన్ అధ్యక్షుడు మధు , ఇతర వైద్యులు మరియు ఎండీర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీవిత్తనాలపైఉక్కుపాదం మోపిన మల్దకల్ ఎస్సైనందీకర్, వారిపోలీస్ బృందం.

(12)క్వింటాల(75)కేజీలనకిలీపత్తివిత్తనాలుస్వాధీనంచేసుకున్నమల్దకల్ పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా మల్దకల్ మండల పరిధిలోని కుర్తి రావుల చెరువు గ్రామ శివారు ప్రాంతంలోనివ్యవసాయ పొలంలోపక్కాసమాచారంమమేరకుఓసబ్,ఆర్గనైజర్,కు సంబంధించి (12)క్వింటాల(75)కేజీల పత్తివిత్తనాలనువ్యవసాయశాఖ,పోలీస్,శాఖసంయుక్తంగా దాడులు నిర్వహించిద%శీ%ప్పుచేసిన (12) క్వింటాళ్ల (75) కేజీలు పత్తి విత్తనాల సంచులనుపోలీస్,స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు.





# 27న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుంది..ఎన్ని కేసులు పెట్టినా సిద్ధం..బహిరంగ సభతో కాంగ్రెస్‌కు ప్రజల నుండి గట్టి గుణపాఠం చెప్పాలి..

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



హుజూరాబాద్ లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో హుజూరాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు, అన్ని నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచే అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని, పిలుపు నిచ్చారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా చాటిపెట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మించి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారని. కానీ 16 నెలలు గడిచినా ఒక్క హామీ పూర్తిగా అమలవలేదు అని తెలిపారు. "ప్రభుత్వ హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాననని, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గ " అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.రైతులకు న్యాయం జరగట్లేదని, రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. "కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడిన రైతులను ఈ ప్రభుత్వం విస్మరించింది," అని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబతారని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు,పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి

బిజెపి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



కాంగ్రెస్ ప్రభుత్వం గత సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల హామీలలో అమలు కాని హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పదిహేను నెలలు కావస్తున్న ఇంతవరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయినందున, చేయూత పింఛను 2000 నుండి 4000 చేస్తామని హామీ ఇచ్చి, మరియు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటిలోనే ఒక మహిళకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయడం లేదు. కనుక భారతీయ జనతా పార్టీ, చౌటుప్పల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 9 వ వార్డు, మరియు 10 వ వార్డులలో తేదీ: 16:04-2025 రోజున ఉదయం: 7:00 గంటల నుండి (చౌటుప్పల్ హైస్కూల్ సమీపములో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగినది.స్వీకరించిన వినతి పత్రాలను స్థానిక ఎమ్మార్వో కి, మరియు జిల్లా కలెక్టర్ కి పంపించి ఈ యొక్క హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో బి జే పి మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడరి కల్పన మాట్లాడుతూ దొంగ హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం ఈటీ కార్యక్రమం చేయడం జరుపుతున్నాము.ప్రజలనుండి మంచి స్పందన రావడం ఆనందదాయకం అని మాట్లాడారు పోలోజు శ్రీధర్ బాబు వనం ధనుంజయ్య గోషిక పురుషోత్తం ముత్యాల బూపాల్ రెడ్డి తడక సురేఖ గోషిక నీరజ బడుగు కృష్ణ గోషిక ధనుంజయ గోషిక భావనారుషి పందుల స్వామి గోషిక నరహరి గంజి నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

వలిగొండ ఏప్రిల్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామానికి చెందిన పల్లెర్ల శ్రీను బుధవారం రోజున మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో వీరి అకాల మరణానికి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి పదివేల రూపాయలను, గొలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు 5000 రూపాయలను, పైళ్ళ శేఖర్ రెడ్డి 5000 రూపాయలను, బుగ్గ మనోజ్ 5000 రూపాయలను వీరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, కాసాని జనార్ధన్, బందారపు నరేష్,బండారు యాదయ్య, మెరుగు కృష్ణ, మామిడి మోహన్, పల్లెర్ల బిక్షపతి,వేముల అశోక్, సంఘపాక రవి, వేముల నరసింహ వేముల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్‌జోసెఫ్ స్కూల్ విద్యార్థి.

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ అరుదైన గిన్నిస్ బుక్ లో దక్కింది వివరాలలోకి వెళితే డిసెంబర్ 1, 2024లో నిర్వహించిన పియానో వాయించడంలో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు ఇతనికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. కీబోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో ,కృషితో ఇటువంటివి సాధించవచ్చని చెప్పారు. జోయల్ మేక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.





# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే

పేదవాడి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ
ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి....పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

బుదవారం గీసుకొండ మండల కేంద్రంలో దౌడు సంపత్ రాజకుమారి సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు.అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.

# సంగారం గ్రామంలో దళితులపై కొనసాగుతున్న వివక్షత రూపాలను ప్రతిఘటిద్దాం..... కే వి పి ఎస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:16

కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కే వి పి ఎస్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దవూర మండలం సంగారం గ్రామంలో బుధవారం కుల వివక్ష రూపాలపై సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నేటికీ ఆంజనేయ స్వామి దేవాలయంలోకి దళితులను రానివ్వరని కనీసం అరుగుల పైన కూర్చోనివ్వరని తెలియజేశారు. దసరా పండుగకు జమ్మి వద్దకు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. పెళ్లిళ్లకు ఇతర కార్యాలకు దళితులకు ఇతర బీసీ కులాలకు సంబంధాలే ఆ గ్రామంలో లేవని తెలిపారు. రెండు గ్లాసుల విధానానికి బదులుగా దళితులు, దళిత కూలీలు పనికి వెళితే సెపరేట్ బిందె, సపరేట్ చెంబు దళితులకు ఇతర కులాలకు సపరేట్ బిందే సపరేటు చెంబు ఉండడం అన్యాయం అన్నారు. కూలీలకు కూలి డబ్బులు కూడా చేతికి ఇవ్వరని అరుగులపై లేదా నేలపై పెడతారని తెలిపారు, దళితుల వివక్ష రూపాల పై త్వరలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వివక్షత రూపాలపై ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య, మాతంగి బిక్షమయ్య, తరి రామకృష్ణ, నర్లపల్లి రమేష్, మాతంగి అశోక్, మాతంగి కరుణాకర్, మాతంగి దయాకర్, మాతంగి శ్రీరాములు, మాతంగి గణేష్, బొంగరాల జానయ్య, కొరిమి పద్మ, తరి జయమ్మ, ఉంగరాల లక్ష్మమ్మ, మాతంగి విమలమ్మ, కోటమ్మ, మాతంగి రాజు, మాతంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు



# అసత్య ఆరోపణలు చేసిన మహిళాపై పరువు నష్టం దావా

-రాజకీయ ఎదుగుదల ఊర్వలేకే అసత్య ఆరోపణలు
-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆడుప మహేష్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక తనపై అసత్య ఆరోపణలు చేసిన ఓ మహిళపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడప మహేష్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో మహేష్ మాట్లాడుతూ మహిళ నెల రోజుల క్రితం తనపై ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేశాడని అసత్య ఆరోపణలు చేయడంతో అట్టి వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తాను తన కుటుంబం మానసిక ఆవేదనకు గురయ్యామని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 2013 సంవత్సరంలో నాటి వర్ధన్నపేట ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ హాయంలో ఎనుమాముల శివారులో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను గుర్తించి వారి వివరాలను రెవిన్యూ,జిల్లా కలెక్టర్ సమర్పించగా అధికారులు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులను ఎంపీగా చేయడం జరిగిందన్నారు.అందులో 485 ఇండ్లను మంజూరు చేసి ఎఫ్ ఆర్ సి నెంబర్ కూడా ఉందన్నారు.లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చే రోజున లబ్ధిదారుల మధ్య గొడవ జరగగా అధికారులు మరుసటి రోజుకు వాయిదా వేయడం జరిగిందన్నారు.కానీ తెల్లవారుజామున ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అట్టి ఇందిరమ్మ ఇండ్లు ఆగిపోయాయని అన్నారు. వివరాలు ఈ విధంగా ఉంటే మహిళ తనపై అసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్టకు భంగం కలిగించినందువల్ల ఆమెపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు మహేష్ తెలిపారు.

# ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులకు ఘన సన్మానం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్, నారాయణపురం మండలాల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఆత్మీయులు పోలోజు శ్రీనివాస్ చారి అన్న ను కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త చినుకని యువరాజు, విష్ణు ప్రజాపతి, పోలోజు వెంకటచారి,బాతరాజు మణికంఠ, నాగేల్లి సందీప్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

తెలంగాణ అంతటా సైబర్ మోసాలపై అవగాహన డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్బి ఐ మరికల్ ఎస్బిఐ మేనేజర్ పార్వతి ప్రజా గొంతుక,చౌడాపూర్:




సైబర్ నేరాల పట్ల ప్రజలు,మహిళలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి,తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరికల్ ఎస్బిఐ మేనేజర్ పార్వతి అన్నారు.బుధవారం రోజున మండల పరిధిలోని మరికల్ గ్రామ ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో కళాబృందం వారిచే ఎస్బిఐ సైబర్ నేరల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పార్వతి మాట్లాడుతూ స్పామ్,మోసపూరిత కాల్స్ మరియు సందేశాల పెరుగుతున్న ధోరణి గురించి అవగాహన కల్పించడానికి ఎస్బిఐ కళాబృందం చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు.'డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల'పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించిన మన్ కీ బాత్ ప్రసంగంతో సహా వివిధ ఆడియో ప్లే చేయబడ్డాయి.మోసపూరిత లింక్‌లతో కాల్స్ మరియు టెక్స్ట్‌లను స్వీకరించిన అనుభవాలను చాలా మంది కస్టమర్లు పంచుకున్న ఆడియో లను వినిపించడం జరిగింది.ప్రజలు తమ వ్యక్తిగత,బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్,పేటీఎం,గూగుల్ పే,ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు.సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని మేనేజర్ పార్వతి అన్నారు.ఇటీవల కాలంలో మహిళలు,పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు.ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు.సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి,డబ్బులు కాజేస్తున్నారన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు.సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని,లాటరీ తగిలిందని,లోన్లు ఇస్తామని ,ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి,కిరణ్ కుమార్,సత్యకుమార్,కటికే శ్రీనివాసులు,కృష్ణ చారి,నర్సిములు,సత్యం,విజయ్ బ్యాంకు సిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మునుకుంట్లరాజు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు

-కుటుంబ సభ్యులను పరామర్శించిన పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య %a%ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వర్ధన్నపేట మండలం,కట్ర్యాల గ్రామంలో గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు అనారోగ్య కారణాలతో మరణించినందున గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య %a% ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కట్ర్యాలలోని వారి నివాసం వద్ద రాజు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి తన భార్య,పిల్లలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.రాజు చనిపోవడంతో కుటుంబ యజమానిని కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయినందున నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా మానవతా హృదయంతో స్పందించిన ఎమ్మెల్యే చనిపోయిన రాజు కుటుంబానికి ఏళ్లవేళాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమములోకాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్%a% కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,సీనియర్ నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కొత్తపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాతిగల రవి,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆరేల్లి రవి లు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకున్న తెలుగు మాస్టర్

ప్రజా గొంతుక

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనే సంకల్పంలో భాగాంగ కీతవారిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు పిట్టల నాగేశ్వరరావు బుధవారం తన 56వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఎల్లప్పుడు పిల్లలకోసము ఆలోచిస్తూ పిల్లల అభ్యున్నతకు పాటుపడే ఉపాధ్యాయుడు తన సొంత ఖర్చులతో స్వయంగా వంటలు వండి సాంప్రదాయ పద్ధతిలో వడ్డించి పిల్లల మనసులలో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. పిల్లలను బడికి రప్పించడములోనూ వచ్చిన పిల్లలు మంచి జ్ఞానాన్ని అందించడంలోనూ తల్లిదండ్రులతో అందుబాటులో ఉంటూ నైతిక విలువలను పెంపొందించడంతో పాటు సలహాలు సూచనలు అందచేస్తారు. అలాగే కెరియర్ గైడెన్సను అందిస్తారు. తల్లిదండ్రులతో పిల్లలను ప్రేమగా చూడడం వలన పిట్టల నాగేశ్వరరావు కాస్త పిల్లల నాగేశ్వరరావుగా మారాడు. ఎన్నోకష్టాలను అనుభవించి ఈనాడు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కేవలం చదువువలనే అన్ని అన్నారు.ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ ఉపాధ్యాయులుమరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వచ్చామా తిన్నామా పోయామా హుజురాబాద్ లేబర్ ఆఫీస్‌పరిస్థితి

అమాయక ప్రజలు ఏమైతే మాకేంటి.. ఆఫీస్ కి వచ్చి నిద్రపోతారు డిస్టర్బ్ చేయకండి.. మ్యాకమల్ల అశోక్.. ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



హుజురాబాద్ లేబర్ ఆఫీసులో పనిచేసే ఆఫీసర్లు సుమారు 11 గంటలకు వస్తున్నారని మ్యకమల్ల అశోక్ ఆరోపించారు., ఒంటి గంటకే అన్నం, తినాలని సెటర్ వేసుకుంటున్నారన్నారు. మూడు గంటలకు అలా తెరిచినట్లు,, తెరిచి నాలుగు కాకముందే ఆఫీస్ మూసి తాళాలు వేసి వెళ్ళిపోతున్నారని తెలిపారు. లేబర్ ఆఫీస్ కి వచ్చిన ప్రజలు ఏమో ,, చెట్ల కింద ఎండకు చాలా అవస్థలు పడుతూన్నారన్నారు, వాళ్ళ సమస్యలకు సమాధానాలు చెప్పే వారు ఎవరూ లేకుండా ఏం చేయాలో, తెలియని స్థితిలో కార్మికులు బాధితులు, ఉంటున్నారన్నారు. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ చుట్టూ, చాలా రోజుల నుండి తిరుగుతూ, నిరుత్సాహం చెందుతున్నారన్నారు . ఈ సమస్యను సంబంధిత అధికారులు జిల్లా అధికారులు, తక్షణమే దీనిమీద చర్య తీసుకొని ప్రజల సమస్యలను అతి త్వరలో తీర్చాలని కోరుతూన్నారు. లేబర్ సమస్యలను పట్టించుకునే వారు లేరా, అనే బాధతో కుమిలిపోతున్నారన్నా రు.. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ లోని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ఈ అధికారులను వారు సమయపాలన పాటించకపోవడం తో పాటు వచ్చిన వారిపై సమాధానాలు చెప్పలేక దురుసుగా ప్రవర్తించడం చాలా బాధాకరం అని మండిపడ్డారు. ఆఫీస్ సెటర్ కింది కి వేసుకొని నిద్రించడం జరుగుతుంది, అన్నారు. కావున మా సమస్యలను పై అధికారులు పట్టించుకోని, విరిపై తక్షణ చర్యలు తీసుకొని, ప్రజలకు మేలు చేయాలని అశోక్ కోరారు.



# మునుకుంట్లరాజు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు

-కుటుంబ సభ్యులను పరామర్శించిన పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య %a%ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)

:వర్ధన్నపేట మండలం,కట్ర్యాల గ్రామంలో గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు అనారోగ్య కారణాలతో మరణించినందున గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య %a% ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కట్ర్యాలలోని వారి నివాసం వద్ద రాజు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి తన భార్య,పిల్లలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.రాజు చనిపోవడంతో కుటుంబ యజమానిని కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయినందున నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా మానవతా హృదయంతో స్పందించిన ఎమ్మెల్యే చనిపోయిన రాజు కుటుంబానికి ఏళ్లవేళాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్%a% కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,సీనియర్ నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కొత్తపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాతిగల రవి,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆరేల్లి రవి లు పాల్గొన్నారు.




# (ప్రజా గొంతుక పత్రిక ప్రతినిధి ఉప్పరగొని లింగస్వామి):

మునుగోడు నియోజకవర్గంలోని గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఈరోజు పోషణ పక్వాడా కార్యక్రమంలో %జణూా% మేడం %ూజణూా% మేడం మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలు తినే ఆహారం గురించి మిల్లెట్ గురించి అందులో ఉండే విటమిన్స్ గురించి మేడాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య ఏసీ డిపిఓ వెంకటమ్మ ఈ స్కూల్ టీచర్ మహేష్ ఏఎన్ఎం అరుణ వి బి కే లు రిజ్వానా.స్వరాజ్యం ఆశా వర్కర్లు సునీత.సరస్వతి అంగడి వారి టీచర్స్. వనజ.సంతోష ఆయాలు గర్భిణీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు విడుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ములకపాడు యలమంచిలి సీతారామయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులు, సిపిఎం కార్యకర్తలు వారి గ్రామాలలోని ప్రజా సమస్యలను తెలుసుకొని, ఆ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని, తద్వారా దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తేవాలని సిపిఎం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని సమస్యను ప్రభుత్వ కార్యాలయాల లోని అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కారం అయ్యేలా పోరాటాలు చేయాలని అన్నారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు వల్ల దుమ్ముగూడెం మండలంలో తాగునీటి సమస్య ఏర్పడుతుందని మండలంలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి లమంచి రవికుమార్, కొల్లగాని బ్రహ్మాచారి ,మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ, కాక కృష్ణ, సోడె రాంబాబు, పూనెం శోభారాణి, కల్లూరి దేవి, వర్స చిన్నారావు, పెనుబల్లి ప్రసాద్, అహ్మద్ హుస్సేన్ ,అబ్బా చిన్నారావు, పాయం హరిబాబు, సోయం కనకారావు, కోడి వీరస్వామి, అపక రంగయ్య, మడివి అర్జున్, బిల్లా ముత్యాలరావు, ముర్రం వెంకటేశ్వర్లు, కొర్స నాగరాజు, ధర్మయ్య, పాండు అచ్చిరాజు, గట్టుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ మధుసూదనాచారి"
## కాంగ్రెస్ పార్టీ పై నోరు జారితే సహించం"

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



భూపాలపల్లి నియోజకవర్గంలో కుటుంబ పాలన చేసి బిఆర్ఎస్ పార్టీని అప్రతిష్టపాలు చేసి ప్రజల్లో అభాసపాలైన ఎమ్మెల్సీ మధుసూదనాచారికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కులేదని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ హెచ్చరించారు.కాంగ్రెస్ అంటేనే మోసం ద్రోహం స్కాములు స్కీములు అంటూ పిచ్చి పూతలు కూస్తే సహించేది లేదంటూ హెచ్చరిక జారీ చేశారు.భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన మధుసూదనాచారి బిఆర్ఎస్ పార్టీని కుమారులకు తాకట్టుపెట్టి రాజకీయాలను భ్రష్టు పట్టించిన చరిత్ర నీది కాదా దీనికి జవాబు చెప్పాలన్నారు.మధుసూదనాచారి ఓ చెల్లని రూపాయి అని మాటలకే తప్ప చేతలకు పనికి రారని ఆ విషయం భూపాలపల్లి ప్రజలకు తెలుసు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వరంగల్ జిల్లా అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు వెళుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారన్నారు.బిఆర్ఎస్ 25 ఏళ్ల రజత్సవ పండుగ కాదు దండగ అని విమర్శించారు ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ ఎన్ని సభలను పండుగలా చేసిన అది దండుగా ఐతుంది అన్నారు.ఎమ్మెల్సీ మధుసూదనాచారి మరోసారి కాంగ్రెస్ పార్టీపై నోరు జారితే వరంగల్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్తారని కలకొట్ల యాకుబ్ హెచ్చరించారు.

# వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలోని ( ఎస్ లింగోటం, నేలపట్ల, మందోళ గూడెం, మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా) లో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చింతల దామోదర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ, ఏఈఓ నాగరాజు, ఏసీ నాయక్, ఉప్పు భద్రయ్య చెన్నగోని అంజయ్య గౌడ్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, శంకర్ నాయక్, నాయకులు, భీముడి ప్రదీప్, కూర్నాల వెంకటేశం, గంగాపురం గంగాధర్, బుడిగ ఆనంద్, కోడెం రాములు, పాలకుర్ల నరసింహ, తడక వెంకటేష్, చప్పిడి దామోదర్ రెడ్డి, బోరెం శేఖర్ రెడ్డి, యాట నరసింహ, మునుకుంట రాజు గౌడ్, చిలుకూరి మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, అచ్చిరెడ్డి, శ్రీనివాసరావు, అర్ధ వెంకటరెడ్డి, అర్ధ జనార్ధన్ రెడ్డి, బొడ్డు జంగయ్య, అచ్చిరెడ్డి, లచ్చు నాయక్, నీలు నాయక్,కాసర్ల, శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన కడారి అంజయ్య యాదవ్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




నాగార్జునసాగర్ నియోజకవర్గ గుర్రంపోడు మండలం బుడ్డ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లం శంకర్ ఊర్మిళ కుమారుడు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చిరుమనేని సుదర్శన్ రావు, జి. లక్ష్మి నరసింహ రెడ్డి, మార్కండేయ, సైదులు గౌడ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన కలకొట్ల యాకుబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్లో ఉర్సు-ఎస్ సి కాలనీ లో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకొట్ల యాకుబ్ మాట్లాడుతూ....నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వివిధ కాలనీలో వాసులు రేషన్ బియ్యం లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు,రేషన్ డీలర్స్,డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చౌటుప్పల్ మండలం ఎంపీడీవో కి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు వినతి పత్రం అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పరి నరసింహ వాణి పారిజాత వనజాత జ్యోతి లత వరలక్ష్మి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో ట్రాక్టర్ బైక్ ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు..

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్





జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారి పై, మొక్కజొన్న బస్తాల లోడుతో వెళుతున్న ట్రాక్టర్, బైకు ఢీకొన్నాయి. స్థానిక వివరాల ప్రకారం, జమ్మికుంటకు చెందిన పెడమండ్ల సుధాకర్, హుజురాబాద్ నుండి జమ్మికుంటకు బైక్ పై వస్తుండగా మొక్కజొన్న లోడుతో జమ్మికుంటకు వస్తున్న ట్రాక్టర్ ఢీ కొంది అని తెలిపారు. ఈ సంఘటనలతో సుధాకర్ కు తీవ్ర గాయాలయ్యాయన్నా%తీబ%. స్థానికులు వెంటనే, ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది,అని అన్నారు.

# జిడబ్ల్యూఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



మూడుముళ్ల బంధంతో ఒకటైన మీరు మూడు కాళ్లలపాటు సుఖసంతోషాలతో ఎటువంటి ఇబ్బందులు మీ జీవితంలో ప్రవేశించకుండా సంతోషంగా మీరు ఇరువురు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని వేడుకుంటు, అనురాగమనే వలయంలో ఆది దంపతుల ఆత్మీయత అనే గూటిలో చిలక గోరింకలై మీ దాంపత్య జీవితం ఆనంద బృందావనం కావాలని,సంసారం అంటే కలిసి ఉండటమే కాదు కష్టాలే వచ్చినా కన్నీళ్లే వచ్చిన ఒకరిని ఒకరు అర్థం చేసుకుని చివరి వరకు తోడు వీడకుండా ఉండడం. మీరు ఎప్పుడు సుఖ సంతోషాలతో కలిసి ఉండాలని మనసారా కోరుకుంటూ,నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చిలక గోరింకల్లా ఒకరి మనసును ఒకరు అర్థం చేసుకుని సంతోషంగా కలకాలం కలిసిమెలిసి జీవించాలని మనసారా కోరుకుంటూ మీ దంపతులకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు.

# భారత రాజ్యాంగ పీఠికను స్ఫూర్తిగా తీసుకోవాలి

మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు



మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి దాని యొక్క సారాంశాన్ని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలపై సరైన అవగాహన పెంచుకుని నిబద్ధత కలిగి ఉండాలన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలు మర్చిపోకుండా ప్రతి ఒక్కరూ పీఠికను చదివాలి అని కోరారు.భారత రాజ్యాంగానికి క్లుప్తమైన ప్రవేశికగా భారత రాజ్యాంగ పీఠికను రూపొందించారు.దీనినే రాజ్యాంగ ప్రవేశిక,ప్రస్తావన,మూలతత్వం,ఉపోద్ఘాతం,పరిచయం,ముందుమాట అని కూడా అంటారు.భారత రాజ్యాంగం ఈ పీఠికతోనే మొదలవుతుంది.భారతదేశ ప్రజలు దేశంపై ఉంచుకున్న ఆకాంక్షలు,ఆశయాలు,కోరికలు ఈ పీఠికలో స్పష్టమైన అక్షరాలలో తెలపబడ్డాయి.భారత రాజ్యాంగానికి ఆత్మగాను,హృదయంగాను పీఠికను పిలుస్తారు.మారుపేర్లలో ఒక పేరు మూలతత్వం,మరొకటి పరిచయం, ఇంకొకటి ఉపోద్ఘాతం – ఈ పదాలు వివరించిన విధంగానే పీఠిక రాజ్యాంగంలోని సర్వస్వానికి ఒక సారాంశంగా చెప్పుకోవచ్చు.1949 నవంబరు 26 న రాజ్యాంగ సభ పీఠికను ఆమోదించగా,1950 జనవరి 26న అమలులోకి వచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్య ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున,ఉపాధ్యాయ బృందం రాజశేఖర్,జనార్ధన్,బాలరాజ్,నరేష్,రాము,రఘు,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





# యువతస్వశక్తితోఎదగాలి

సిఐ పి, వీర రాఘవులు ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 16)సూర్యాపేట:

ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట పట్టణ సిఐ పి, వీర రాఘవులు అన్నారు.జిల్లా కేంద్రంలో బుధవారం ఎన్టీ ఆర్ పార్క్ ఎదురుగా ట్వి లైట్ కేఫ్ నిర్వాహకులు సుంకరి వికాస్, కొమ్మినేని మణి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఎలాంటి ఆటంకాలు లేకుండా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.వ్యాపార పరంగా సమస్యలు తలెత్తినట్లయితే పోలీసులసూచనలు తీసుకోవాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ తమ కేఫ్ లో మెమోస్, పిజ్జా, బర్గర్, ఫ్రెంచ్ ఫ్రైజ్, షాండ్విచ్, మొజిటో, మిల్క్ షేక్, హైదరాబాద్ మహానగరం తరహాలో వెరైటీలు తమ వద్ద లభిస్తాయని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బత్తుల రమేష్, సుంకరి వెంకన్న, కొమ్మినేని నీలకంఠం, నేలపట్ల రమేష్, దుగ్యాల విష్ణు, శ్రీకర్, షాబిన్, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన యువకుడు

ప్రజా గొంతుక /మల్యాల




జగిత్యాల పట్టణంలో మోతె గ్రామానికి చెందిన బీమ లత అనే మహిళకు జగిత్యాల్లోని ప్రభుత్వ దావఖనలో చెవి ఆపరేషన్ కోసం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్స్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులుని సంప్రదించడంతో రామాంజనేయులు మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన కంటే అరుణ్ కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో అరుణ్ వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత కొన్ని సంవత్సరాలుగా పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామం లో ఇటీవల మృతి చెందిన నూనె ఎల్లమ్మ కుటుంబాన్ని సామాజిక సేవకార్యకర్త పోతుల రాములు యాదవ్ పరామర్శించి, అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ఆర్థిక సాయం గా రూపాయలు 5000 అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బుడిగే రామచంద్రం ,కోక్కల కొండ బాబు ,మంత్రి సిద్ధులు, వస్పరి నర్సింలు,నర్సింగ ఎల్లేష్, కోక్కల కొండ లింగం,జంగాల కాలనీ పెద్దమనుషులు పాల్గొన్నారు.



## మహంకాళి నర్సయ్య ప్రథమ వర్ధంతి లో నివాళులు అర్పించిన కోడూరు మహాత్మ చారి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట లో శ్రీనిధి గార్డెన్లో మహంకాళి యాదగిరి ,మహంకాళి వెంకటేష్ , తండ్రి అయిన కీర్తిశేషులు శ్రీ మహంకాళి నర్సయ్య ప్రథమ వర్ధంతికి హాజరై నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగాం జిల్లా విశ్వ కర్మ సంఘం ఉపాధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి, విశ్వ కర్మ మండల అధ్యక్షుడు,కోడూరి వేంకట చారి, జనగాం జిల్లా విశ్వ కర్మ కార్పెంటర్ జిల్లా అధక్షుడు దిగ్గోజు సాంబయ్య, సిద్ది రాములు, సవెల్లి రాజు,వీర చారి, సుద్దోజు నరసిహ్మా చారి, వేములవాడ సిద్దిరాములు,మహంకాళి శ్రీను, అంజన్యులు సర్,కోడూరి బ్రమ్మ చారి, శేఖర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై అవగాహన కలిగిస్తూ -రాష్ట్ర పార్టీ తీసుకున్న గావ్ చలో బస్తి చలో



శేరిలింగంపల్లి ప్రతినిది ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక): ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో, అభివృద్ధిలో పరావర్తన కొత్త శకానికి నాంది పలికే పక్రిలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు గావ్ చలో బిబిబస్తి చలో కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్లో స్థానికంగా ఉన్నటువంటి ఆలయాల శుభ్రత, బస్తీ దవఖానలో ఉన్నటువంటి అసౌకర్యాలు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు , మరియు స్మశానవాటికలు , సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి ,రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమంలో పాల్గొని బూత్ అధ్యక్షుల ఇంటివద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి స్థానిక దళిత నాయకుని ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాలలో "వికసిత్ భారత్" దిశగా దేశ ప్రయాణం అమోఘమని తెలుపుతూ.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ కేంద్రం తీసుకున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు, వక్ఫ్ బోర్డ్ సవరణ, జీరో టాక్స్ పరిమితిని 12 లక్షల వరకు పన్ను చెల్లింపు దారులకు ఉపశయనం కల్పించడం వంటి దేశ సామాజిక సమీకరణాలను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమ ఇన్చార్జులు మణిభూషణ్, శాంతిభూషణ్ ,నర్సింగ్ యాదవ్, నర్సింగ్ రావు,వెంకటస్వామి రెడ్డి, సీనియర్ నాయకులు రామరాజు, కేశవరావు, నరేందర్ రెడ్డి నరసింహ చారి ,కుమార్ యాదవ్, కమలాకర్ రెడ్డి రమేష్, రామ్ రెడ్డి ,ఆంజనేయులు యాదవ్ ,రాయల్, గోవింద్,రాజు ,సందీప్ గౌడ్, సురేష్ ,ఎస్ కే చాంద్, అనిత, స్రవంతి, జ్యోతి, కవిత పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

### హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




శేరిలింగంపల్లి ప్రతినిది ఏప్రిల్ 16 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి,జ్యోతి న్యూస్ : చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియా ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.